**Download Telugu Daily PDF from**: http://www.freejobalert.com/dailypdftelugu

# ఫ్రీజాబ్ ఎలర్ట్.కామ్ - డైలీ పి.డి.ఎఫ్

## అన్ని పోటీ పరీక్షల కరెంట్ ఎఫైర్స్ లో ముందడుగు



**Download Telugu Daily PDF from**: http://www.freejobalert.com/dailypdftelugu

## భారతీయ రాయబారిగా జా

ఉజ్బెకిస్తాన్ రిపబ్లిక్‌కు భారతీయ రాయబారిగా సంతోష్ జా నియమితులయ్యారు. ఈ విషయాన్ని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

## ఫెస్టివల్ ఆఫ్ ఇండియా

ఫెస్టివల్ ఆఫ్ ఇండియా నేపాల్ రాజధాని ఖాట్మండ్‌లో జరిగింది. ఈ ఫెస్టివల్‌లో రెండు దేశాల మధ్య కొత్త జనరేషన్‌లో వచ్చే మార్పుల గురించి చర్చ జరిగింది. ఈ ఫెస్టివల్‌ను భారత సాంస్కృతిక, టూరిజం మంత్రి ప్రారంభించారు.

## అమెరికాలో విదేశీ విద్యార్థులపై స్టింగ్ ఆపరేషన్

విద్యాభ్యాసం పూర్తయినా ఉద్యోగం పొందే వరకూ నకిలీ విద్యార్థి వీసా పేరుతో అమెరికాలో అక్రమంగా ఉంటున్న వారిని గుర్తించేందుకు హూం ల్యాండ్ సెక్యూరిటీ అధికారులు స్టింగ్ ఆపరేషన్ నిర్వహించారు. ఇందులో భాగంగా వందలాది మంది విద్యార్థులు నకిలీ ధ్రువ పత్రాలతో ఉన్నట్లు గుర్తించారు.

## భారత్‌కు చేరిన షినూక్ హెలికాప్టర్లు

అమెరికాకు చెందిన ప్రఖ్యాత బోయింగ్ సంస్థ నుంచి భారత వైమానిక దళం (IAF)కు నాలుగు షినూక్ సైనిక హెలికాప్టర్లు భారత్‌కు చేరాయి. వీటిని గుజరాత్‌లోని ముంద్రా నౌకాశ్రయానికి తరలించారు. ఈ హెలికాప్టర్లు యుద్ధ సమయంలో బలగాలను, సైనిక సామాగ్రిని, ఇంధనాన్ని తరలించడంతోపాటు విపత్తు సమయాల్లో వినియోగించుకునేందుకు ఎంతో అనుకూలమైనవి.

## కుసుమ్ (KUSUM) పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం

రైతులకు ఆర్థిక, నీటి భద్రత కల్పించేందుకు ఉద్దేశించిన కుసుమ్ (కిసాన్ ఉర్జా సురక్షా ఏవం ఉథాన్ మహాభియాన్ - KUSUM) పథకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. కుసుమ్ పథకం కింద రైతులు బంజరు భూముల్లో సౌర విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేసుకొని, విద్యుత్‌ను విక్రయించుకొనేలా కొత్త విధానం తీసుకురానున్నారు. అందుకు అవసరమైన సాయాన్ని రైతులకు అందిస్తారు.

## బెంగుళూరులో ఏరో ఇండియా-2019 ప్రదర్శన

ఏరో ఇండియా-2019 అంతర్జాతీయ వైమానిక ప్రదర్శన కర్ణాటక రాజధాని బెంగుళూరులో జరిగింది. ఈ ప్రదర్శనలో అత్యాధునిక యుద్ధ, పౌర విమానాలు, హెలికాప్టర్లు పాల్గొన్నాయి. వైమానిక ప్రదర్శనలో భాగంగా రష్యాకు చెందిన హెలికాప్టర్ల తయారీ సంస్థ రోస్టెక్‌తో అయిదు భారతీయ సంస్థలు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.

## పారికర్ అస్తమయం

గోవా ముఖ్యమంత్రి మనోహర్ పారికర్ మరణించారు. ఈయన మూడు సంవత్సరాలపాటు కేంద్ర రక్షణ మంత్రిగా సేవలు అందించారు. పారికర్ ఆధునిక గోవా నిర్మాతగా పేరుపొందారు.

## 2020 వరకు సబ్సిడీ గృహ రుణాల గడువు పొడిగింపు

ప్రధానమంత్రి ఆవాస్ యోజన (PMAY) కింద మధ్య తరగతి ఆదాయ వర్గాల వారికోసం అమలు చేస్తున్న గృహ రుణాలపై వడ్డీ రాయితీని ప్రభుత్వం 2020 మార్చి వరకు పొడిగించింది. వార్షిక ఆదాయం రూ. 9 లక్షల నుండి రూ. 18 లక్షల మధ్య ఉండే ఆదాయ వర్గాల వారికోసం దీనిని పొడిగించారు.

## కంపా పర్యవేక్షణకు ప్రత్యేక కమిటీ

ప్రత్యామ్నాయ అడవుల పెంపకం, నిధులు ఖర్చులపై పర్యవేక్షణకు తెలంగాణ ప్రభుత్వం "కంపా" (కాంపెన్‌సేటరీ ఎఫారెస్టేషన్ ఫండ్ మేనేజ్‌మెంట్ అండ్ ప్లానింగ్ అథారిటీ-CAMPA) పేరుతో ఒక కమిటీ ఏర్పాటుచేసింది. ముఖ్యమంత్రి అధ్యక్షులుగా వ్యవహరించే ఈ పాలక మండలిలో అటవీశాఖ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సభ్యులుగా ఉంటారు.

## హైదరాబాద్‌లో ఫాక్స్‌కాన్ అధునాతన పరిశోధనా కేంద్రం

తైవాన్‌కు చెందిన ప్రసిద్ధ ఎలక్ట్రానిక్స్ సంస్థ "ఫాక్స్‌కాన్" టెక్నాలజీ గ్రూపు అనుబంధ ఇండస్ట్రియల్ ఇంటర్‌నెట్ లిమిటెడ్ హైదరాబాద్‌లో అధునాతన పారిశ్రామిక కృత్రిమ మేధస్సు పరిశోధన, అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీనిని ఏర్పాటు చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది.

## క్విజ్

1) ఉజ్బెకిస్తాన్ రిపబ్లిక్‌కు భారతీయ రాయబారిగా ఎవరు నియమితులయ్యారు?
(A) సంతోష్ ఝా
(B) ప్రణయ్ రావు
(C) ప్రసాద్‌రావు
(D) రవికుమార్
Ans:A

2) ఫెస్టివల్ ఆఫ్ ఇండియా ఎక్కడ జరిగింది?
(A) ఢిల్లీ
(B) ఢాకా
(C) ఇస్లామాబాద్
(D) ఖాట్మండ్
Ans:D

3) ఏదేశంలో ఇటీవల విదేశీ విద్యార్థులపై స్టింగ్ ఆపరేషన్‌ను నిర్వహించారు?
(A) రష్యా
(B) బ్రిటన్
(C) అమెరికా
(D) జర్మనీ
Ans:C

4) భారత్‌కు చేరిన షినూక్ హెలికాప్టర్లు ఏదేశానికి చెందినవి?
(A) రష్యా
(B) అమెరికా
(C) జర్మనీ
(D) సూడాన్
Ans:B

5) కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన కుసుమ్ పథకం ఎవరికి సంబంధించినది?
(A) వ్యాపారులకు
(B) ఉద్యోగులకు
(C) రైతులకు
(D) మహిళలకు
Ans:C

6) ఏరో ఇండియా-2019 ప్రదర్శన ఎక్కడ జరిగింది?
(A) కొచ్చిన్
(B) బెంగుళూరు
(C) చెన్నై
(D) పనాజీ
Ans:B

7) ఇటీవల మరణించిన మనోహర్ పారికర్ ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
(A) గుజరాత్
(B) గోవా
(C) మహారాష్ట్ర
(D) మణిపూర్
Ans:B

8) ఏ సంవత్సరం వరకు సబ్సిడీ గృహ రుణాల గడువు పొడిగించారు?
(A) 2030
(B) 2025
(C) 2020
(D) 2021
Ans:C

9) కంపా (కాంపెన్సేటరీ ఎఫారెస్టేషన్ ఫండ్ మేనేజ్‌మెంట్ అండ్ ప్లానింగ్ అథారిటీ)ని నియమించిన రాష్ట్రం ఏది?
(A) ఆంధ్రప్రదేశ్
(B) ఒడిషా
(C) తెలంగాణ
(D) మహారాష్ట్ర
Ans:C

10) తైవాన్‌కు చెందిన ఫాక్స్‌కాన్ అధునాతన పరిశోధన కేంద్రాన్ని ఏ రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు?
(A) ఆంధ్రప్రదేశ్
(B) ఒడిషా
(C) హైదరాబాద్
(D) విశాఖపట్నం
Ans:C

## JOB ALERTS

**RRB Recruitment 2019**
Exam Name: Ministerial & Isolated Category Posts
Vacancies: 1665
Qualification: 10+2, Any Degree, PG
Last Date: 07-04-2019
Online Apply Link
https://bit.ly/2TG5gwD

**SSC Recruitment 2019**
Exam Name: CHSL (10+2) Exam
Qualification: 12th Class
Last Date: 05-04-2019
Online Apply Link
https://bit.ly/2ECIDkc

**RRB Recruitment 2019**
Vacancies: 1937
Exam Name: Paramedical Staff
Qualification: GNM, 12th Class, Diploma, Any Degree, PG
Last Date: 02-04-2019
Online Apply Link
https://bit.ly/2SMPTOk

**LIC Recruitment 2019**
Vacancies: 590
Exam Name: AAO
Qualification: Any Degree, PG, CA
Last Date: 22-03-2019
Online Apply Link
https://bit.ly/2ThK291

**RRB Recruitment 2019**
Exam Name: Ministerial & Isolated Category Posts
Vacancies: 103769
Qualification:10th Class or ITI
Last Date: 12-04-2019
Online Apply Link
https://bit.ly/2FcuDOz

**Indian Navy Recruitment 2019**
Vacancies: 554
Exam Name: Tradesman Mate
Qualification: 10th Class, ITI
Last Date: 15-03-2019
Online Apply Link
https://bit.ly/2EzIFuz

**FCI Recruitment 2019**
Vacancies: 4103
Exam Name: JE, Typist, Asst & Steno
Qualification: Diploma, Degree (Engg)
Last Date: 25-03-2019
Online Apply Link
https://bit.ly/2T6fUwy

**RRB Recruitment 2019**
Vacancies: 35277
Exam Name: NTPC
Qualification: 12th Class, Any Degree
Last Date: 31-03--2019
Online Apply Link
https://bit.ly/2SjOFdc

**APPSC Recruitment 2019**
Vacancies: 430
Exam Name: Forest & Asst Beat Officer
Qualification: 10+2
Last Date: 27-03-2019
Online Apply Link
https://bit.ly/2RZ4MNk

**NTA Recruitment 2019**
Exam Name: UGC NET June 2019
Last Date: 30-03-2019
Online Apply Link
https://bit.ly/2DgRK8v